


# కరపత్రం

SINCE 2014

సోమవారం జులై 21 2025 సంపుటి :0 సంచిక :276 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4



# బోనమెత్తిన హైదరాబాద్..
# సందడే సందడి

## లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర ఘనంగా ప్రారంభం.

» తెల్లవారుజామున 4 గంటలకు బలిహరణ, దేవేందర్ గౌడ్ కుటుంబంతో మహాభిషేకం.
» బోనాల సమర్పణ కార్యక్రమం ఉదయం నుంచి ప్రారంభం.
» డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఇతర ప్రజా ప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పణ.

హైదరాబాద్:
నగరంతో పాటు పాతబస్తీలో ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో తెల్లవారుజామున 4 గంటలకు బలిహరణ, అనంతరం ఉదయం మాజీ ఎంపీ దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా మహాభిషేకం జరిగింది. తదనంతరం బోనాల సమర్పణ కార్యక్రమం ప్రారంభమైంది.బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పట్టు వ్రస్త్రాలు సమర్పించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయన్నారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయి. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయి. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నాను. దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశాం. రూ.20 కోట్లు హైదరాబాద్‌లో బోనాల కోసం నిధులు విడుదల చేశాం. మహంకాళి అమ్మవారి ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని భట్టి విక్రమర్క తెలిపారు.కాగా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఆలయాల పరిసరాల్లో బాంబు, డాగ్ స్క్వాడ్, నిఘా వర్గాలు భారీగా మోహరించాయి. దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, అదనపు డీసీపీ మజీద్, ఛత్రినాక ఏసీపీ సి.హెచ్.చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ప్రసాద్ వర్మ లు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.



# వరంగల్‌కు క్రికెట్ స్టేడియం మంజూరు చేయండి..
## సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి

హైదరాబాద్:
సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. వరంగల్ జిల్లాకు క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించడంతో ఆయనకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో మోసాలు.. నిందితుల అరెస్టు




హైదరాబాద్:
ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. ఓ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులు రూ.23.25 కోట్లు కాజేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ నగదును క్రిప్టోకరెన్సీగా మార్చినట్లు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. బజాజ్ ఫిన్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. మోసాలు చేస్తున్నట్లు నిర్ధరించారు. ప్రధాన నిందితుడు కాంబోడియాలో ఉన్నట్లు గుర్తించారు.

# నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగవద్దు: కేటీఆర్




నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగకూడదన్నారు. " బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నాయి. రాజకీయలబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు" అని చెప్పారు.హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లాడానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. వాళ్లు (కేంద్రం) ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.

# అంబర్‌పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్:


బోనాల ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేటలోని మహాకాళి ఆలయంలో బోనాల జాతర ఆదివారం ప్రారంభమైంది. ఈ ఆలయాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వారిని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. అలాగే, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# తెలంగాణలోని ఈ జిల్లాల్లో 2 రోజుల భారీ వర్షాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి, చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాల కారణంగా భారత వాతావరణ శాఖ తెలంగాణ రాష్ట్రానికి కీలక హెచ్చరిక జారీ చేసింది. జూలై 21, 22 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ డా. కె. నాగరత్నం తెలిపారు. ఈ నేపథ్యంలో 12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ ఒక మోస్తరు నుంచి భారీ 02 వర్షాలు నమోదవుతాయని సూచించారు. గంటకు 40%-%50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీసే అవకాశం ఉందన్నారు.ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మెదక్, కామారెడ్డి జిల్లాలు ఆరెంజ్ అలర్ట్‌లో ఉన్నాయి.

# చెన్నూరులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు..
## రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్



మంచిర్యాల:
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆదివారం (జులై 20) చెన్నూరు మండలం కిష్టంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 246 స్వయం మహిళా సంఘాలకు రూ.25 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పంపిణీ చేశారు. చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను 02 లబ్ధిదారులకు పంపిణీ చేశారు మంత్రి వివేక్.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని చెప్పి విస్మరించిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ కోటీశ్వరుడు అయ్యారని విమర్శించారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దాడికి యత్నం



సికింద్రాబాద్:
సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దుండగులు దాడికి యత్నించారు. మాణికేశ్వర్‌నగర్‌లో ఫలహారం బండి ఊరేగిస్తుండగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై దాదాపు 20 మంది దాడియత్నం చేశారు. అద్దాలు దించాలంటూ కారును వెంబడించారు. అప్రమత్తమైన గన్‌మెన్‌లు వాహనాన్ని నేరుగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాలని డ్రైవర్‌కు సూచించారు. ఈ ఘటనపై ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు.



2 లో

# హెూంగార్డు వద్ద గంజాయి స్వాధీనం.. సంగారెడ్డి జిల్లాలో ఘటన

సంగారెడ్డి:
హెూంగార్డు నుంచి పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది.

# సంపాదకీయం

## ఏదీ 'సునాయాసం' కాదు!

థాంక్యూ! హలో క్లాస్ ఆఫ్ 2024! నేనెంత ఉత్సాహంగా ఉన్నానో మీకెవరికీ తెలియదు. నేనొక కాలేజీ క్యాంపస్‌లో అడుగుపెట్టడం నా జీవితంలో ఇది రెండోసారి. కానీ, మీరు దేన్నో దృష్టిలో పెట్టుకుని నాకు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేస్తున్నారు. నేనిక్కడ ప్రసంగించడానికి వచ్చాను. కానీ, 'డాక్టర్ రోజర్'గా ఇంటికి తిరిగి వెళతాను. అది నాకు గొప్ప బోనస్ లాంటిది. 'డాక్టర్ రోజర్'. ఇది నేను ఏమాత్రం ఊహించని విజయం! ఇది నాకు కొద్దిగా పరిచయం లేని వాతావరణం. ఇది నేను ఎప్పుడూ చూసే దృశ్యం కాదు... ఈ దుస్తులు కూడా నేను సాధారణంగా వేసుకునేవి కావు. ఈ పొడవాటి గౌను బరువుగా ఉంది. గత 35 ఏళ్ళుగా ఇంచుమించుగా ప్రతి రోజు నేను పొట్టి నిక్కర్లు, టీ షర్టులతోనే గడిపాను.

**నాలుగు పదాలే చెప్పగలిగాను!**

నేను ఇలాంటి ప్రసంగాలు చేసే వ్యక్తిని కూడా కాను. నేను స్విట్జర్లాండ్ జాతీయ జట్టులో చేరేనాటికి నాకు 17 ఏళ్ళు. అప్పట్లో నేను ఎంతగా కలవరపడ్డానంటే నాలుగు పదాలకు మించి మాట్లాడలేకపోయాను. "ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది" అన్నానంతే. ఇప్పుడు ఇక్కడ 25 ఏళ్ళ తర్వాత, నాకు ఇప్పటికీ కొద్ది కలవరంగానే ఉంది. కాకపోతే ఇపుడు మీకు చెప్ప దానికి నా దగ్గర నాలుగు మాటలకు మించి చాలా ఉన్నాయి. ఈ స్థాయికి వచ్చేందుకు మీరెంతో కష్టపడి ఉంటారు. మీరంతా సాధించిన దానిపట్ల నాకెంతో గౌరవం ఉంది. ఎందుకంటే, పూర్తి స్థాయి టెన్నిస్ ఆటగాడిగా మారేందుకు నేను 16వ ఏటనే స్కూలు చదువుకు స్వస్తి చెప్పేశాను. కనుక, నేను కాలేజీలో అడుగు పెట్టింది లేదు. కానీ, నేను ఇటీవలే టెన్నిస్‌లో గ్రాడ్యుయేట్‌నయ్యా. 'రిటైర్' అనే మాట ఉపయోగించాలని నాకు తెలుసు. "రోజర్ ఫెదరర్ టెన్నిస్ నుంచి రిటైర్ అయ్యాడు." రిటైర్ అవడమా? ఆ మాట వినడానికే బాగా లేదు. కాలేజీ నుంచి రిటైర్ అవుతున్నామని మీరు చెప్పలేరు. ఔనా? ఎలాగే నేను కూడా ఒక పెద్ద పని పూర్తి చేసి మరో దానికి మరలుతున్నా. మీలాగే నేను కూడా తదుపరి ఏం చేయాలనే ఆలోచనలో ఉన్నా. మీ బాధ నాకు అర్థమవుతోంది. చదువు పూర్తయిందిగా, ఏం చేయబోతున్నావు? అని అందరూ అడ గడం మొదలెడతారు. ఆ మాటకొస్తే, "ఇంక ఇపుడు నువ్వు వృత్తిపరమైన టెన్నిస్ ఆటగాడివి కాదు కదా! ఏం చేయ బోతున్నావు?" అని నన్నూ అడుగుతారు. ఏం చేయాలో నాకూ తెలియదు. తెలియకపోవడమూ మంచిదే.మరి నేను కాలాన్ని ఎలా వెళ్ళబుచ్చుతా? తండ్రిగా పిల్లల్ని స్కూల్లో దింపి రావచ్చు. ఎవరో అపరిచితులతో ఆన్‌లైన్‌లో చదరంగం ఆడవచ్చు. వాక్యూమ్ క్లీనర్‌తో ఇంటిని శుభ్రం చేయ వచ్చు. వాస్తవానికి, టెన్నిస్ పట్టభద్రునిగా జీవితాన్ని నేను ఇష్టపడతున్నా. నేను 2022లో టెన్నిస్‌లో గ్రాడ్యుయేట్‌నయ్యా. మీరు 2024లో పట్టభద్రులవుతున్నారు. ఈ పరిణామ క్రమంలో నేను ఆకళింపు చేసుకున్న కొద్ది పాఠాలను మీతో పంచుకోవా లనుకుంటున్నా. వాటిని మనం టెన్నిస్ పాఠాలు అనుకోవచ్చు.

స్నేహపూరిత ప్రత్యర్థులు: రఫేల్ నదాల్‌తో రోజర్ ఫెదరర్

**టెన్నిస్ పాఠాలు**

మొదటిది. 'సునాయాసంగా' అనే మాట ఒక భ్రమ! నేను సునాయాసంగా ఆడతానని అంటూంటారు. చాలా సందర్భాల్లో దాన్ని ఒక పొగడ్తగానే చెబుతారు. కానీ, "అతని దేహంపై ఒక్క స్వేద బిందువు కూడా లేదు చూడండి" లాంటి మాటలు వారి నుంచి విన్నప్పుడు నాకు అసహనంగా ఉండేది. సత్యం ఏమంటే, తేలిగ్గా ఆడినట్లు కనిపించడం వెనుక నేను చేసిన కఠోర శ్రమ ఉంది. నన్ను నేను తమాయించుకోవడం నేర్చుకోవడానికి ముందు చాలా ఏళ్ళు కోర్టులో విసుగు ప్రదర్శించేవాడిని, అనుచితమైన మాటలనేవాడిని, చేతిలో రాకెట్‌ను విసిరేసేవాడిని.

కానీ, క్రీడా జీవితం ఆరంభంలోనే, వాటిని సరిదిద్దుకునే అవకాశం లభించింది. ఒకసారి ఇటాలియన్ ఓపెన్‌లో నా ప్రత్యర్థి ఒకరు నా మానసిక క్రమశిక్షణను బాహాటంగానే ప్రశ్నించాడు. "మొదటి రెండు గంటలు రోజర్ గెలుస్తాడనుకుంటారు. ఆ తర్వాత, నేను ఫేవరెట్‌గా మారతాను" అని వ్యాఖ్యానించాడు. మొదట, నాకు ఆ మాటలు అర్థం కాలేదు. తర్వాత, అతని మాటలలోని ఆంతర్యాన్ని గ్రహించాను. మొదటి రెండు గంటలపాటు ప్రతి ఆటగాడు బాగానే ఆడతాడు. శారీరకంగా శక్తితో ఉంటారు.

వేగంగా కదులుతారు. రెండు గంటల తర్వాత, కాళ్ళు పీకడం మొదలెడతాయి. మనసు ఏకాగ్రతను కోల్పోతుంది. నేను నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని ఆ మాటలతో అర్థం చేసుకున్నా. ఆ దిశగా ప్రయాణం ప్రారంభించి, కోరుకున్న స్థితికి చేరుకున్నా. ఆ క్రమంలో నా తల్లితండ్రులు, కోచ్‌లు, ఫిట్ నెస్ కోచ్ నా ప్రవర్తనను సరిదిద్దుతూ వచ్చారు. నా ప్రత్యర్థి ఆటగాళ్ళు కూడా ఆ పని చేస్తున్నారు. ఈ విషయంలో, నాతోటి ఆటగాళ్ళకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను.

డార్ట్‌మౌత్‌లో మీరు దీన్ని మరో విధంగా గమనించి ఉంటారు. తోటి విద్యార్థులు ర్యాంకుల మీద ర్యాంకులు సాధించడాన్ని చూసి శాన్‌బర్న్ లైబ్రరీలో మీరు ఓ మూలన మౌనంగా రోదించి ఉంటారు. నా లాగానే మీరు కూడా 'అప్రయత్నంగా' అనే మాట ఒక భ్రమేనని తెలుసుకుని ఉంటారని భావిస్తున్నా. కేవలం ప్రతిభతోనే నేను ఈ స్థితికి చేరుకోలేదు. ప్రత్యర్థులకన్నా ఎక్కువసేపు, ప్రభావశీలంగా, కఠిన శ్రమకోర్చి ప్రాక్టీసు చేయ బట్టే ఈ స్థితికి చేరా.

**నిజంగా గర్వపడే విజయాలు అవే!**

మనం నిరాశతో చతికిలపడే సందర్భాలూ ఎదురవుతా యని గుర్తుంచుకోవాలి. వెన్ను, మోకాళ్ళు నొప్పి పుట్టవచ్చు. స్వల్పంగా అనారోగ్యం పాలుకావచ్చు లేదా ముందున్న లక్ష్యం భయపెట్టనూవచ్చు. అయినా, గెలుపొందడానికి మీరొక మార్గాన్ని కనుగొని తీరాలి. అలా సాధించిన విజయాల గురించి మనం గర్వంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే, మీరు ఉత్తమమైన స్థితిలో ఉన్నప్పుడే కాదు, లేనప్పుడు కూడా విజయాలు సాధించగలరని అవి నిరూపిస్తాయి.

ఔను. ప్రతిభ కూడా ఉండి తీరాలి. దానితో పని లేదని చెప్పడానికి నేను ఇక్కడ నుంచో లేదు. కానీ, ప్రతిభ అనే మాటకు విస్తృతమైన నిర్వచనం ఉంది. చాలా సందర్భాలలో, దాన్ని వరంగా చూడకూడదని, వజ్ర సమాన సంకల్పంగా భావించాలని చెప్పదలచుకున్నాను. కానీ, జీవితంలో మాదిరి గానే... టెన్నిస్‌లో కూడా క్రమశిక్షణే ప్రతిభగా పరిణమిస్తుంది.

ఓర్పు కూడా అంతే అవసరం. మీపై మీకు నమ్మకం ఉండటం కూడా ప్రతిభే. ఏ ప్రక్రియనైనా సరే స్వాగతించడం, ప్రేమించడం ప్రతిభ కిందకే వస్తుంది. మీ జీవితాన్ని, మిమ్మల్ని నడుపుకోవడం కూడా ప్రతిభ కోవలోకే వస్తుందేమో. కొందరికి పుట్టుకతోనే ఆ లక్షణాలు ఉంటాయి. మిగిలిన అందరూ వాటిని సంతరించుకునే కృషి చేయాలి.

**అదొక పాయింట్ అంతే!**

రెండవ పాఠం. అదొక పాయింట్ మాత్రమే! మీరు సాధ్యం అనుకున్నదానికన్నా ఎక్కువగానే శ్రమించి ఉంటారు... అయినా పరాజయం పాలయ్యారు. ఈ రోజు మీలో ఒక్కరే డిగ్రీ పొందా రని ఊహించుకుందాం. విజేతకు అభినందనలు తెలుపుదాం. మిగిలిన వెయ్యి మంది మాటేమిటి? తదుపరి విడతలో ఉత్తీర్ణులు కావచ్చు... నేనెప్పుడూ గెలుపొందడానికే ప్రయత్నించానని మీకు తెలుసు. కానీ, నేను ఓడిన సందర్భాలున్నాయి. కొన్నిసార్లు పెద్ద టోర్నమెంట్లలోనే ఓటమి చెందా. వింబుల్డన్ 2008 ఫైనల్స్ వాటిలో ఒకటి. నేను, రఫేల్ నదాల్ తలపడ్డాం. కొందరు దాన్ని చరిత్రలోనే మరపురాని మ్యాచ్‌గా అభివర్ణిస్తారు. రఫా మీద నాకు పూర్తి గౌరవం ఉంది. కానీ, ఆ మ్యాచ్‌లో నేను గెలుపొంది ఉంటే ఇంకా బాగుండేది.వింబుల్డన్‌లో ఓటమిని తేలిగ్గా తీసు కోలేం... ఏ టెన్నిస్ ఆటగాడికైనా వింబుల్డన్‌లో విజయమే సర్వస్వం. నేను 2008లో వరుసగా ఆరవసారి టైటిల్ సాధించేందుకు బరిలోకి దిగా. చరిత్రలో సుస్థిర స్థానం కోసం ఆడుతున్నా. ఆ మ్యాచ్‌లో ఒక్కో పాయింట్ మా ఇద్దరిలో ఎవరెవరికి ఎలా వచ్చిందీ నేను ఇపుడు వివరించబోవడం లేదు. అదంతా చెప్పా లంటే కొన్ని గంటలు పడుతుంది. సరిగ్గా చెప్పాలంటే, ఆ మ్యాచ్ దాదాపు ఐదు గంటలు సాగింది.

# విశాఖలో చోరీ.. మలక్ పేటలో హత్య..!

# తీగ లాడితే కదిలిన నేర చరిత్ర..

విశాఖపట్నం షీలా నగర్‌లో ఈనెల 12 అర్ధరాత్రిభారీ చోరీ జరిగిన సంగతి తెలిసిందే. వెంకటేశ్వర కాలనీలోని ఎల్ఐసీ ఉద్యోగి శ్రీనివాస్ ఇంట్లోకి చొరబడిన దొంగలు.. కోటి విలువైన కిలో వరకు బంగారం, 3 కిలోల వెండి, రూ.20 లక్షల నగదు, ఏడు వాచీలు, పెళ్లి పట్టు చీరలు ఎత్తుకెళ్లారు. చోరీ సమయంలో ఆ ఫ్లోర్ లోనే ఉన్న మిగతా మూడు ఫ్లాట్ల తలుపులకు బయట నుంచి గడియ పెట్టేసారు దొంగలు. శ్రీనివాస్ కుమార్తెకు అక్టోబర్లో వివాహం ఉన్నందున ఆభరణాల తయారీకి బంగారం, వెండి లాకర్ నుంచి తెచ్చి ఇంట్లో పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఫ్లాట్ డోర్లు కిటికీలకు పాలీషింగ్ చేయిస్తున్నారు. వాసన వస్తోందని.. అపార్ట్మెంట్ కింద ఫ్లోర్లో తెలిసన వాళ్లింట్లో నిద్రించడానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకొన్న దొంగలు అపార్ట్‌మెంట్‌లోకి చొరబడి.. చేతివాటం చూపించారు. ఎదురుగా ఉన్న ఫ్లాట్‌లకూ బయట నుంచి గడియ వేసి చోరీకి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారురు. సీసీ ఫుటేజీని పరిశీలించారు. ముగ్గురు దొంగల ముఠా ఈ పని చేసినట్టుగా ప్రాథమికంగా గుర్తించారు. చోరీ అనంతరం నిందితులు షీలా నగర్ నుంచి దువ్వాడ ఆ తర్వాత అనకాపల్లి వైపు వెళ్లినట్టు ప్రాథమికంగా గుర్తించారు.

**మలక్ పేటలో హత్య..**

జులై 15న మలక్ పేటలో సీపీఐ నేత చందు నాయక్ హత్య జరిగింది. వాకింగ్‌కు వెళ్లిన చందు యాదవ్‌పై కాల్పులు జరిపి హత మార్చారు. ఈ కేసులో




ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులు క్లూస్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా జులై 18న నెల్లూరు జిల్లా కావలిలో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాంబాబును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు ఉన్నట్లు గుర్తించారు. జులై 19న రాజేశ్, ప్రశాంత్, ఏడుకొండలును జనగామ వద్ద అదుపులోకి తీసుకున్నారు.

అయితే.. పట్టుబడ్డ నిందితుల వద్ద భారీగా బంగారం, నగదు ఉండడంతో విచారించేసరికి విశాఖ చోరీ కేసు లింకు బయటపడింది. చందు నాయక్ హత్య కేసులో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాంబాబు.. విశాఖ చోరీ కేసులో నిందితులుగా ఉన్నారు. ఈనెల 12 అర్ధరాత్రి.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతానికి చెందిన పాత నేరస్థుడు నగేష్, నెల్లూరు ప్రాంతానికి చెందిన జ్ఞాన ప్రకాష్, రాంబాబు కలిశారు. ముగ్గురు కలిసి షీలానగర్‌లోని ఇంట్లో చోరీ చేశారు. ఆ సమయంలో అదే ఫ్లోర్లో ఉన్న మిగతా ఫ్లాట్ల తలుపులకు బయట నుంచి గోళ్లెం పెట్టేసారు. అర్ధరాత్రి 12:30 కు అపార్ట్మెంట్లోకి ఎంటర్ అయిన ఈ ముగ్గురు దొంగలు.. గంటపాటు అక్కడే ఉండి పని ముగించుకుని ఒంటి గంటకు తిరిగి బైక్‌పై పారిపోయారు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతానికి చెందిన చిటికెల నాగేశ్వరరావు పాత నేరస్థుడు. కాకినాడ జైల్లో నెల్లూరుకు చెందిన నగేష్‌కు జ్ఞాన ప్రకాష్, రాంబాబుకు పరిచయమయ్యాడు. ముగ్గురు కలిసి విశాఖలోని షీలా నగర్‌లో ఇంటిని కొల్లగొట్టారు. ముగ్గురు వాటాలు వేసుకోగా నగేష్ లోకల్ గానే ఉండిపోయాడు. జ్ఞాన ప్రకాష్, రాంబాబు హైదరాబాద్‌కు వచ్చారు. అక్కడ మిగతా సుఫారీ సుచ్చుకుని జులై 15వ తేదీ ఉదయాన్నే మలక్‌పేటలో చందు నాయక్ హత్యలో ఈ ఇద్దరు పాల్గొన్నారు. కారుపై పోలీసులకు లభించిన జ్ఞాన ప్రకాష్ ఫింగర్ ప్రింట్ సాయంతో పోలీసులు సులువుగా నిందితులను ట్రాక్ చేయగలిగారు. విశాఖలో భారీ చోరీ చేసిన నిందితులే.. హైదరాబాద్ మలక్‌పేట మర్డర్ కేసులో సభ్యులుగా ఉండడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

## చెన్నూరులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు..

## రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్లు వృథా చేశారని.. కాంట్రాక్టర్లు ధనవంతులు అయ్యారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు మంత్రి వివేక్. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో గ్రామాల్లో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్లు వేయించడం జరిగిందని చెప్పారు. చెన్నూరు నుంచి కొత్తగా 5 బస్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బస్ డిపో కోసం ఇప్పటికే రవాణా శాఖ మంత్రి కి చెప్పడం జరిగిందని అన్నారు. సోమనపల్లి గ్రామంలో నూతనంగా 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం కోసం పెద్ద పీట వేస్తుందని తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు18 నెలల్లో సుమారు 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. రేషన్ కార్డు ఉన్న వారికి అందరికీ సన్న బియ్యం ఇస్తున్నామని.. సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో సుమారు 8,000 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఇక ఎండాకాలంలో 200 బోర్లు వేసి నీటి ఎద్దడి లేకుండా చేసినట్లు గుర్తు చేశారు మంత్రి వివేక్.

## హోంగార్డు వద్ద గంజాయి స్వాధీనం..

## సంగారెడ్డి జిల్లాలో ఘటన

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా కోర్టులో ఓ అధికారి వద్ద హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న కొమ్ముల రాజు శనివారం రాత్రి కందిలో గంజాయి ప్యాకెట్లతో బైక్ వద్ద నిల్చున్నాడు. అదే సమయంలో అక్కడే ఉన్న స్థానికులు రాజును గమనించి అతడి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రాజు నుంచి 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.80వేలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అర్ధరాత్రి సమయంలో ఆ కూడలి వద్దకు వచ్చిన మహిళ - చీ చీ నలుగురు తిరిగే చోట




మహబూబాబాద్ పట్టణంలో ఓ ప్రముఖ మొబైల్ షాప్ ముందు క్షుద్రపూజల కలకలం రేగింది. నిత్యం కస్టమర్లతో కళకళలాడుతున్న ఆ షాప్ ఎదుట సోమవారం ఉదయం కనిపించిన కొవ్వొత్తులు, నల్ల అన్నం, కోడిగుడ్లు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు స్థానికులను ఒక్కసారిగా భయభ్రాంతులకు గురిచేశాయి.షాప్ యజమానులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన అధికారులు ఓ గుర్తు తెలియని మహిళ పూజా సామగ్రిని అక్కడ ఉంచి వెళ్లిన దృశ్యాలను గుర్తించారు. మహిళ రాత్రి పదకుండున్నర సమయానికి అక్కడికి చేరుకుని.. ఆ పదార్థాలు చల్లి, కొద్దిసేపు నిలబడిన తరువాత వెళ్లినట్లు ఫుటేజ్‌లో కనిపించింది. ఈ షాప్ రోజూ కస్టమర్లతో రద్దీగా ఉంటోంది. వ్యాపారం బాగా నడుస్తుండటంతో ఓర్వలేని వ్యతిరేకులు క్షుద్రపూజలకు పాల్పడారా? లేక ఇంకా వేరే కోణాలు ఉన్నాయా అనే అంశపై పోలీసులు విచారణ ప్రారంభించారు.పూర్తి వివరాల కోసం పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజ్‌ను విశ్లేషిస్తున్నారు. మహిళ ఎక్కడినుంచి వచ్చిందో, ఎటు వెళ్లిందో గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

## తెలంగాణలోని ఈ జిల్లాల్లో 2 రోజుల భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

జూలై 21: పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.జూలై 22: ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని వెల్లడించారు.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం, యాదాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో తక్కువ తీవ్రతతో వర్షాలు ఉంటాయని అంచనా వేశారు.

## ఇంజినీరింగ్ యాజమాన్య కోటా సీట్లలో ప్రవేశాలకు నోటిఫికేషన్.. పూర్తి షెడ్యూల్ ఇదే



రాష్ట్రంలో2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ జరగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంజనీరింగ్ బీ కేటగిరీ (యాజమాన్య కోటా) సీట్లను భర్తీ చేసుకునేందుకు ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ జులై 19 నుంచే ప్రారంభమైంది. ఈ సీట్లకు సంబంధించి ప్రవేశాలను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆయా కాలేజీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఛైర్మన్ ప్రొఫెసర్ బి.బాలకిష్టారెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. సాధారణంగా కన్వీనర్ కోటా కింద 70 శాతం సీట్లను ప్రభుత్వం కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బీ కేటగిరీ సీట్లుగా పిలుస్తారు.నిబంధనల ప్రకారం ఆ సీట్లను కూడా కన్వీనర్ కోటా ఫీజుతోనే మెరిట్ ఆధారంగా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రం ఒక్కో సీటును రూ.6 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు డొనేషన్ల పేరిట తీసుకొని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరికొన్ని కాలేజీలు 30 శాతంలో సగం సీట్లను ఎన్ఆర్ఐ అభ్యర్థులకు కేటాయించవచ్చు. ఆ సీట్లకు గరిష్ఠంగా 5 వేల అమెరికన్ డాలర్లకు సమానమైన ఫీజు తీసుకునే సదుపాయం ఉంది. కానీ ప్రస్తుతం డిమాండ్ లేకపోవడంతో సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీలకు తప్ప మిగిలినవాటికి ఫీజులు సగానికిపైగా తగ్గిస్తున్నాయి.కాగా గత ఏడాది జులై 31న బీ కేటగిరీ సీట్ల భర్తీకి విద్యామండలి అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది మాత్రం 12 రోజులు ముందుగా అనుమతి ఇచ్చింది. ప్రవేశాలు ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోతారని ప్రొఫెసర్ బి.బాలకిష్టారెడ్డి అన్నారు. కన్వీనర్ కోటాలో సీటు దక్కిన తర్వాత ఫీజు చెల్లించిన విద్యార్థులు బీ కేటగిరీలో చేరాలంటే కన్వీనర్ కోటాలో చెల్లించిన ఫీజు వెంటనే వాపస్ తీసుకోవడంలో జాప్యం నెలకొంటుంది. అందుకే ఈసారి కాస్త ముందుగానే నోటిఫికేషన్ జారీకి అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా గతేడాది సుమారు 28 వేల మంది విద్యార్థులు బీ కేటగిరీలో అడ్మిషన్లు తీసుకున్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో ఇకపై
# ఈటెల రాజకీయ ప్రకంపనల కేంద్రం అవుతాడా!

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

తెలంగాణ రాజకీయాల్లో ఏవో తెలియని మౌన ప్రకంపనలు వినిపిస్తున్నాయి.
గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల అనంతరం తెలంగాణ రాజకీయాల్లో ఒక నిరాసక్తత పేరుకుపోయింది. ప్రజల్లో కూడా తీవ్రమైన మౌన వ్యతిరేకత కూడా తాండవిస్తున్నది.
రాజకీయాలకు ఒక దిక్కు దివానం కనిపించడం లేదు.

**• ప్రజాకర్షక పథకాల పస తేలిపోయింది**

కెసిఆర్ నాయకత్వంలోని బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలన రాష్ట్రాన్ని ఏ వైపు తీసుకుపోయిందో ఎవరికి అర్థం కావడం లేదు. తీవ్రమైన అవినీతి జరిగిందని, రాష్ట్ర ఆర్థిక స్థితి వెంటిలేటర్ పై చేరిందని కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రచారం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ పనితీరుపై బీజేపీ కూడా అంతే స్థాయిలో ప్రచారం చేసింది. కానీ అధికార సాధనలో బిజెపి కాంగ్రెస్ కంటే వెనుకబడింది.

**• ఉచితాల స్థానంలో కుల గణన వచ్చి చేరింది**

కాంగ్రెస్ ప్రకటించిన ఉచితాల వల్ల అధికారం దక్కిందా లేక బి.ఆర్.ఎస్ ప్రజా వ్యతిరేక ధోరణి వల్ల అధికారం చిక్కిందా అనే విషయము తేల్చుకోవడంలో కాంగ్రెస్ తర్జనభర్జన పడుతున్నది.

**• బిజెపి పరిస్థితి ఏమిటి?**

ఉచిత పథకాల పట్ల ప్రజలు ప్రదర్శిస్తున్న విముఖతను పక్కదారి పట్టించడానికి, అన్ని పార్టీలు బీసీ కార్డు తో పనిచేయడం ప్రారంభించాయి. చివరికి బి.ఆర్.ఎస్ కూడా బీసీ కార్డ్ తలకెత్తుకోవాల్సి వచ్చింది. కల్వకుంట్ల కుటుంబ పార్టీగా పేరుపడ్డ బిఆర్ఎస్ బిసి ఫీలింగ్ ను హైజాక్ చేయడానికి కల్వకుంట్ల కవితను ముందుంచి ఒక ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా మహేష్ గౌడ్ ను నియమించి బిసి రేసులో పరిగెడుతున్నది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని ప్రకటించి కాంగ్రెస్ ఎన్నికల ఉట్టి కొట్టాలని ఉవ్విళ్లూరుతున్నది. ఇక మూడవ శక్తిగా తెలంగాణలో ఎదిగి నిలుచున్న బిజెపి దారి ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**• ఈటెల ఉదంతం బిజెపికి నష్టమా లాభమా?**

మొన్న శనివారం ఈటెల రాజేందర్ తన షామీర్ పేట నివాసంలో జరిపిన సమావేశం తెలంగాణలో రాజకీయ వేడి పుట్టింది. ఈటెల రాజేందర్ తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక విశిష్టమైన స్థానాన్ని సాధించుకున్నాడు. పూర్వాశ్రమంలో వామపక్ష భావజాలంతో తన సామాజిక జీవితాన్ని ప్రారంభించిన ఈటెల తెలంగాణ ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించారు. రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఈటెల ఒక సమగ్ర వ్యక్తిత్వం ఉన్న నాయకునిగా ప్రజలచే గుర్తించబడ్డాడు. బి ఆర్ ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఎదిగిన ఈటెల కీలకమైన ఆర్థిక శాఖ నిర్వహించి ప్రభుత్వంలో నెంబర్ టూ గా తన పనితీరుతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. కానీ బి.ఆర్.ఎస్ పార్టీ, ప్రభుత్వం లో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే నిర్ణయాత్మక స్థానంలో ఉండటం వల్ల ఈటెలకు పోట్లు మొదలయ్యాయి. పొమ్మనలేక పొగబెట్టిన రీతిలో ఈటెలను వేధించడంతో ఈటెల రాజేందర్ తెలంగాణ ఉద్యమ పార్టీ నుండి, ప్రభుత్వం నుండి వైతొలగాల్సి వచ్చింది.

**• ఈటెల నైతికత, సౌమ్య వ్యక్తిత్వం, రాజీలేని పనితీరు వల్ల అప్పుడు ప్రజల్లో అతని పట్ల విపరీతమైన సానుభూతి వెల్లువెత్తింది**

బనాయించిన కేసులతో జైలుకు పంపి ఈటెల రాజేందర్ మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసి, అతన్ని ఒక బలహీనుడిగా చిత్రించాలని బిఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం తీవ్రంగా వేధించింది. వ్యక్తిత్వమున్న నాయకుడిగా ఈటెల ఎదగడం కేసిఆర్ కు అతని వందిమాగదులకు కంటగింపుగా మారింది. గత్యంతరం లేని స్థితిలో ఈటెల పార్టీ నుండి ప్రభుత్వము నుండి బయటకు వచ్చాడు. బిఆర్ఎస్ జండాపై ప్రతి కార్యకర్తకు హక్కు ఉందని ఈటెల ప్రకటించిన తీరుతో బి.ఆర్.ఎస్ ప్రత్యేకత నీరుగారిపోయింది.

**• ఈటెల బి.ఆర్.ఎస్ నుండి చేసిన మహాభినిష్క్రమణ ఈటెల వ్యక్తిత్వాన్ని తెలంగాణ ప్రజలకు పట్టి చూపింది**

ఈటెల కేవలం పార్టీకి మాత్రమే కాకుండా, తన మంత్రి పదవికి, తన ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేసి బి.ఆర్.ఎస్ నుండి బయటకు నడిచి వచ్చిన తీరుతో ప్రజల్లో అతని పట్ల ఒక ఆరాధన భావం చెలరేగింది.

**• ఈటెల బిజెపి పార్టీతో చేస్తున్న సహజీవనం ఏమంటున్నది?**

వామపక్ష భావాలతో ఈటెల తన సామాజిక రాజకీయ జీవితము ప్రారంభించి, తెలంగాణ పోరాటంలో వామపక్ష శక్తులను కలుపుకుపోయిన తీరు అనితర సాధ్యం. మితవాద అతివాద కమ్యూనిస్టు శక్తులకు ఆలంబనగా ఉండే అన్ని రకాల సాంస్కృతిక ప్రజా సంఘాలను మేధావులను తెలంగాణ ఉద్యమంతో మమేకం చేసిన తీరు అద్భుతం. బి.ఆర్.ఎస్ ఒక ఉద్యమ శక్తిగా నిలబడడానికి ఈటెల కృషి చరిత్రలో లిఖించబడుతుంది. అలాగే టిఆర్ఎస్ అలియాస్ బి ఆర్ ఎస్ పక్షాన వైయస్సార్ తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఈటెల చేసిన సంవాదం ఈటెల ఉద్యమ నేపథ్య జీవితానికి




సజీవ సాక్ష్యంగా ఉన్నది. అలుపెరుగని వామపక్ష వాదిగా, తదనంతరం ప్రజాస్వామ్య ఉద్యమకారునిగా ఈటెల జీవితం నిక్కచ్చిగా ఒక వివాదరహితమైన అంశం. తన గతంలో వామపక్ష పక్షపాతం ఉన్నప్పటికీ, అనివార్య రాజకీయ పరిస్థితుల్లో ఈటెల బిజెపిలో చేరాల్సి వచ్చింది. ఈటెల బిజెపి నాయకునిగా కూడా పరిపూర్ణ ప్రదర్శనను ప్రజలకు పరిచయం చేశాడు. బిజెపి కి మాత్రమే ప్రత్యేకమైన జాతీయ భావజాలాన్ని ఈటెల ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేసిన దాఖలాలు కనిపించవు. వామపక్ష, దక్షిణపక్ష రాజకీయాల మేలు కలయికలో ఈటల ఒక పరిపూర్ణ నాయకునిగా ఎదిగి ప్రజలకు కనిపిస్తున్నాడు.

**• బిజెపి వ్యతిరేక శక్తులకు కూడా ఈటెల స్నేహితుడు**

తెలంగాణ చరిత్ర పోరాటాలమయం. నైజాం వ్యతిరేక పోరాట కాలము నుండి వామపక్ష భావాలు తెలంగాణ ప్రజల్లో ఒక భాగం అయిపోయాయి. స్వాతంత్ర్య పూర్వకాలం నుండి తెలంగాణలో కమ్యూనిస్టు శక్తులు ప్రభలంగా ప్రజల్లో కలిసిపోయాయి. ఆ కమ్యూనిస్టు భావజాలంలో ఉద్భవించిన వామపక్ష విద్యార్థి సంఘం నాయకుడిగా ఈటెల ప్రారంభించిన తన జీవితం ఒక వట వృక్షంగా ఎదిగింది. అసలు ఈటెల రాజేందర్ బిజెపి వైపు వెళ్లడం వామపక్ష భావజాలం ప్రేరితులకు ఎవ్వరికీ ఇష్టం లేదు. అయినా నిరంతర సామాజిక మార్పుల్లో ఒదిగిపోతూ ఈటెల తను కూడా పరిపూర్ణంగా ఎదిగాడు. బిజెపిలో ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచి బిజెపి కార్యకర్తల్లో, బిజెపి వ్యతిరేక శక్తుల్లో కూడా ఈటెల రాజేందర్ ఒక గ్లామర్ సంపాదించుకున్నాడు. తొందరపాటు ప్రవర్తన ఎరుగని ఈటెల తన ఒద్దిక వల్ల బిజెపి కార్యకర్తల్లో కూడా అభిమానాన్ని సంపాదించుకున్నాడు.

**• ఈటెల బిజెపిలో ఉంటాడా?**

ఈటెల రాజేందర్ ఒక సిద్ధాంతానికి, ఒక పార్టీకి మాత్రమే పరిమితం కాదు అని ప్రజలు భావిస్తున్నారు. ఈ మధ్య బీజేపీలో జరుగుతున్న పరిణామాల్లో ఈటల రాజేందర్ ను నిర్లక్ష్యం చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది. ఈటెల బిజెపిలో ఉండడం ఇష్టం లేని చాలామంది వ్యక్తులు, ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు, పౌర సంఘాలు ఈటెలను తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనంగా మారడానికి మరో ఉద్యమాన్ని నిర్మించాలని కోరుకుంటున్నాయి. ఆ ఉద్యమాల స్వరూపం, రాజకీయ స్వరూపం ఏమిటో స్పష్టం కానప్పటికీ ఈటెలను మాత్రం బిజెపి నుండి బయటకు రమ్మని గాదె ఇన్నయ్య లాంటి మాజీ మావోయిస్టులు ఏకంగా ఈటెల ఇకపై బిజెపిలో ఉండదని, బిజెపి ఈటెలను దూరం చేసుకోవడం తథ్యం అని బహిరంగ ప్రకటనలు కూడా చేయడం మనం చూసాం. కేవలం వామపక్ష శక్తులే కాకుండా మైనారిటీ వర్గానికి చెందిన ముస్లింలలో, క్రైస్తవులలో కూడా ఈ అభిప్రాయం బలంగా వినిపిస్తున్నది.

**• తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ల రంగు వెలిసిపోయింది**

10 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలన, ఇప్పటి కాంగ్రెస్ పాలన ఒకే తీరుగా ఉన్నదని, కాంగ్రెస్ పాలనలో ఎలాంటి ప్రత్యేకత కనిపించడం లేదని ప్రజల్లో బలమైన అభిప్రాయం నెలకొన్నది. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కూడా ఉన్నట్టుగా కనిపిస్తున్నది. తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు దిక్సూచి లేని నావలా మారి పోయాయని రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.
కెసిఆర్ రాజకీయ చాణక్యం ఎక్స్పైరీ అయిందని, కాంగ్రెస్ ఉచితాల ఆకర్షణ అడుగంటిందని ప్రజలు భావిస్తున్నారు. ఇక తెలంగాణలో ఒక బలమైన వాణిగా వినిపించిన బిజెపి పిలుపులు గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. దేశవ్యాప్తంగా బిజెపి ఎక్కడికక్కడ చాలా తులనాత్మక అడుగులతో రాజకీయ చదరంగంలో దూసుకుపోతున్నప్పటికీ, తెలంగాణలో బిజెపి పనితీరు అర్థం కాక అటు కార్యకర్తలు, ఇటు ప్రజలు దిక్కులు చూస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణలో రాజకీయ శూన్యత ఆవహించిందా లేక రాజకీయ అయోమయం తాండవిస్తున్నదా అనేది కొద్ది కాలంలో స్పష్టం అవుతుంది.

**• తెలంగాణ ప్రజాస్వామిక శక్తులకు, సైద్ధాంతిక శక్తులకు నడుస్తున్న రాజకీయం ఒక అసంతృప్తిని అసహనాన్ని రేకెత్తిస్తున్నది**

తెలంగాణ మొదటి నుండి రాజకీయ చైతన్యం గల నేల. వామపక్ష శక్తులకైనా, ధార్మిక శక్తులకైనా తెలంగాణ నేల ఒక స్ఫూర్తి కేంద్రం.

**• తెలంగాణ ప్రజలు రాజకీయ అధికార సాధనకు మించి ఇంకేదో కోరుకుంటున్నారు**

ఈటెల రాజేందర్ ఇప్పుడు ఈ శక్తులకు ఒక ఆశా కిరణంగా కనిపిస్తున్నాడన్నది విస్మరించ వీలులేని విషయం. ఈటెల రాజేందర్ ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణలో ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారిపోయింది. ఈటెల రాజేందర్ బిజెపిలో ఉంటాడా బయటకి వెళతాడా అని చర్చలు మొదలయ్యాయి. ఈటెల నైతికత ఉన్న నాయకుడిగా ప్రజలలో ఒక గుర్తింపు ఉన్నది. ఈటెల ప్రస్తుతం బిజెపి సిట్టింగ్ ఎంపీ.

**• ఒకవేళ ఈటెల రాజేందర్ బిజెపి నుండి బయటకు వెళ్లాలనుకుంటే తన ఎంపీ స్థానానికి రాజీనామా చేసి వెళ్తాడు**

ఒకవేళ ఈటెల రాజేందర్ ఎంపీగా కొనసాగితే ఇప్పుడప్పుడే బిజెపి నుండి బయటకు వెళ్లే అవకాశాలు ఉండవు. రాబోయే కాలం తెలంగాణకు మాత్రమే కాదు ఈటెల రాజేందర్ కు కూడా ఒక నిర్ణయాత్మకమైన సమయం.

**• తెలంగాణ ఉద్యమ శక్తులకు ఈటల కేంద్రం!**

అవును, ఈటెలను ఉద్యమ కేంద్రంగా అభివర్ణించడం అతిశయోక్తి కాదు. నడుస్తున్న ప్రస్తుత రాజకీయాల్లో ఈటెల రాజేందర్ ది ఇది ఒక ప్రత్యేక స్థానం. ఈటల రాజేందర్ బీసీ బిడ్డగా జన్మించి, రెడ్డి సామాజిక వర్గ మహిళను పెళ్లి చేసుకుని కష్టపడి తన కుటుంబాన్ని, వృత్తిని, రాజకీయాన్ని సమ్మిళితం చేసి రాజకీయ రంగంలో వెలిగిన తీరు అందరికీ ఆమోదయోగ్యం.

**• తెలంగాణలో ఇప్పుడు వినిపిస్తున్న బీసీ నినాదం ఒక అనాథగా కనిపిస్తున్నది**

ఒక బలమైన నాయకుడు లేని బిసి వాదం ఆసరా కోరుకుంటున్నది. బీసీ వాదానికి ఈటెల ఒక ఆశ్రయమవుతాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ వాడుతున్న బీసీ కార్డ్ కేవలం ఓట్ల కొరకు సీట్ల కొరకు మాత్రమే అన్నట్టుగా ఉన్నది. బిఆర్ఎస్ పట్ల బీసీ లకు ఇంకా సదభిప్రాయం ఏర్పడలేదు. ఇక మిగిలిన బీజేపీ.. బీసీ కార్డ్ ప్రబలంగా వినిపిస్తున్నది. దేశ ప్రధాని మోడీ బిసి అనీ బిజెపి సగర్వంగా ప్రకటిస్తున్నది.

**• స్వయంగా మోడీ హైదరాబాదులో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిజెపి బీసీని ముఖ్యమంత్రిని చేస్తుందని బహిరంగంగా ప్రకటించాడు**

బిజెపి ప్రకటనల పట్ల, మోడీ పట్ల భారత ప్రజలకు ఒక విశ్వాసం ఉన్నది. అదే నిజమైతే తెలంగాణలో బిజెపిలో ఉన్న బీసీ నాయకుల్లో ఈటెల రాజేందర్ ప్రముఖంగా కనిపిస్తాడు. బిజెపిలో ప్రముఖంగా ఉన్న ఇతర బీసీ నాయకుల కంటే కూడా ఈటెల రాజేందర్ విశిష్టంగా కనిపిస్తాడు. ఉద్యమ నేపథ్యం, సామాజిక నేపథ్యం, రాజకీయ నేపద్యం తో పాటు అధికార రాజకీయాల లోతులు స్పష్టంగా తెలిసిన వాడు, అనుభవమున్న నాయకుడు ఈటెల. అందుకే, ఈటెల రాజేందర్ ఇకపై తెలంగాణ రాజకీయాల్లో ఎటువైపు పయనిస్తాడు. అని చర్చ మొదలైంది.

**• బిజెపి సిద్ధాంత రాజకీయాలకు, ఆశయాలకు మించిన ప్రజా మద్దతు ఈటెల కు ఉన్న విషయము నిర్వివాదాంశము**

బిజెపి సైద్ధాంతిక అవగాహన ఈటెలకు అలవడిందా లేదా అనే విషయము ఆ పార్టీ అంతర్గత విషయం. బిజెపి రాజకీయ కార్యాచరణకు ఈటెల సరిపోతాడా లేదా అనేటీ విషయం కూడా ఆ పార్టీ అంతర్గత విషయమే. రాబోయే రోజుల్లో తెలంగాణలో కొత్త కొత్త రాజకీయ సమీకరణలు రూపొందుతాయన్న సూచనలుజీ మాత్రం వినిపిస్తున్నాయి.

**• భవిష్యత్ రాజకీయ కేంద్రంగా ఈటెల రూపొందుతాడా !**

ఈ ప్రశ్నకు ఇప్పుడిప్పుడేఓ సమాధానం దొరకదు. తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పక్షాలు ఉన్నాయి. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ మరియు బిజెపి. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు రెండు కూడా రాజకీయ అధికార క్రీడలో ముందున్నాయి. తెలంగాణలో బిజెపికి ఇంకా ఆ అవకాశం దక్కలేదు. ఆ అవకాశాన్ని దక్కించుకోవడం లేదా వదులుకోవడం అనేది బీజేపీ చేతుల్లో ఉంది. ఈటెల లేకపోతే బిజెపి ఉండదు అనే వాదన ఇక్కడ ముఖ్యం కాదు. జాతీయ రాజకీయాల్లో బిజెపి ధోరణి బిజెపిదే. తన లక్ష్యసాధనలో బిజెపి ఏమాత్రం కూడా రాజీపడదు. ఇది భారత రాజకీయ వేదికలో స్పష్టంగా కనిపిస్తున్న అంశం. తెలంగాణలో కూడా బిజెపి నడక పనితీరు ఇంకా స్పష్టం కాలేదు. కానీ బిజెపి మాత్రం తన అలుపెరుగని ప్రయత్నాన్ని తెలంగాణలో కొనసాగిస్తూనే ఉన్నది. బిజెపి ఈ కార్యాచరణలో ఈటెల రాజేందర్ కలిసి పోతాడా లేదా అనేది రాబోయే మూడు సంవత్సరాల్లో తేలిపోతుంది.

**• తెలంగాణ రాజకీయాల్లో ఈటెల ఇప్పుడు ప్రముఖుడు**

తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన రోజు నుండి నేటి వరకు ఈటెల రాజేందర్ తెలంగాణ చరిత్రతో మమేకమై ఉన్నాడు. ఈ ప్రత్యేకత ఈటెల స్థానాన్ని పదిలంగా నిర్మించి పెట్టింది.

**• తెలంగాణలో ప్రభలంగా ఉన్న ప్రగతిశీల శక్తులు అన్నీ కూడా ఇప్పుడు దిక్కులేనివయ్యాయి**

అప్పుడు కెసిఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇద్దరు కూడా ప్రగతిశీల వామపక్ష శక్తులను కరివేపాకులా వాడుకుని వదిలేశాయని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఈ ప్రగతిశీల వామపక్ష ప్రజాస్వామిక శక్తులన్నీ కూడా ఒక కేంద్రాన్ని వెతుక్కుంటున్నాయి. వీరితోపాటు మైనారిటీ ముస్లింలు క్రైస్తవులు కూడా ఒక రాజకీయ ఆసరాను కోరుకుంటున్నాయి. ఈ శక్తులు అన్ని కూడా బిజెపి వ్యతిరేక భావజాలాన్ని కలిగి ఉంటాయి. అయినప్పటికీ బిజెపి ప్రవచించే సిద్ధాంతాలను వ్యతిరేకించే వారు కూడా బిజెపి స్వచ్ఛమైన ప్రదర్శనను హర్షిస్తూనే ఉంటాయి. ఈ ప్రగతిశీల వామపక్ష శక్తులన్నీ బిజెపి వైపు వస్తాయా లేక ఒక కొత్త రాజకీయ కేంద్రాన్ని సృష్టిస్తాయా అనేది ఇప్పుడు తేలాల్సిన అంశం. ఒకప్పుడు తెలంగాణాలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన శక్తిగా వెలిగిన వామపక్ష శక్తులు ఇప్పుడు పరాధీన పాత్రలో పరిమితమయ్యాయి. ఒకటి రెండు సీట్ల కోసం కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ లాంటి పార్టీల పంచన చేరే దీనస్థితికి దిగజారాయి. తమ ఉనికిని కాపాడుకోవాలని అనుకోవడం ఎవరికైనా సహజ హక్కు. వామపక్ష శక్తులకైనా లేదా ఏ ఇతర శక్తుల కైనా అది ప్రజాస్వామిక హక్కు.

**• తెలంగాణలో అధికార రాజకీయ శూన్యత లేదు. కానీ సైదాంతిక రాజకీయ శూన్యత స్పష్టంగా కనిపిస్తున్నది**

ఆ సిద్ధాంత రాజకీయ శక్తులు ఇప్పుడు ఒక కేంద్రాన్ని సృష్టించాలనుకుంటున్నాయి. తెలంగాణలో ఇప్పుడు ప్రముఖంగా కనిపిస్తున్న వ్యక్తుల్లో రాజకీయ శక్తుల్లో ఈటెల రాజేందర్ ఒక ప్రత్యేకతతో ప్రజలకు కనిపిస్తున్నాడు. సైద్ధాంతిక, ఉద్యమ, రాజకీయ నేపథ్యం తో పాటు అధికార అనుభవం కలిగిన ఈటల రాజేందర్ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనిపిస్తున్నాడు. అంతేకాకుండా సంయమనంతో మాట్లాడే వ్యక్తిగా సూటిగా మాట్లాడే వ్యక్తిగా ఈటల రాజేందర్ కు ఒక గుర్తింపు ఉన్నది. రాబోయే రోజుల్లో ఇలాంటి వ్యక్తి రాజకీయాలకు అవసరం అని అందరూ భావించడం తప్పు కాదు. ముఖ్యంగా మితవాద, అతివాద కమ్యూనిస్టు శక్తులు కూడా ఇష్టపడే ఈటెల ఇకముందు ఏ రకమైన ఆకాంక్షలను ఆలింగనం చేసుకుంటాడో అతడి నిర్ణయం పైనే ఆధారపడి ఉంది.

**• ఈటెల బిజెపిలో ఉంటాడా బయటికి వెళతాడా?**

రాజకీయ పార్టీ పెడతాడా? లేదా ప్రజాతంత్ర ప్రగతిశీల సెక్యులర్ శక్తుల సంకీర్ణ వేదిక రూపొందిస్తాడా? అనే ప్రశ్నకు కాలం ఇచ్చే జవాబు మాత్రమే సరైనది ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలోని అతిరథ మహారథులైనా.. భారత రాష్ట్ర సమితి లోని సీనియర్ నాయకులైనా.. బిజెపిలోని అలుపెరుగని యోధులైనా.. తెలంగాణ ప్రజలందరికీ ఆమోదయోగ్యుడైన ఒక వ్యక్తిని భవిష్యత్ రాజకీయ కేంద్రంగా రూపొందించాల్సిన అవసరం ఉన్నది.
**ఆ వ్యక్తి ఎవరు? అనేది ఇప్పుడు జవాబు వెతకాల్సిన ప్రశ్న.**
బి ఆర్ ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా అధికారం దక్కించుకున్నది ఈ ప్రగతిశీల శక్తుల సహకారంతోనే.
ఆ శక్తులు ఇప్పుడు అనాధలుగా మారి దిక్కులు చూస్తున్నాయి. సమగ్ర వ్యక్తిత్వం, అనుభవం ఉన్న వ్యక్తి కొరకు ప్రగతి శీల, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు ఒక ఆసరాను వెతుకుతున్నాయి. ఆ శక్తులకు ఈటెల రాజేందర్ మాత్రమే సరిపోతాడని అనిపిస్తున్నది. బిజెపిలోని అంతర్గత పోరు, ఆధిపత్య పోరు చర్చ ఇక్కడ అనవసరం.

**• తెలంగాణకు దిక్సూచి ఎవరు? దిక్కు ఎవరు అనే చర్చ మాత్రమే ఇకపై తెలంగాణలో వినిపించబోయే అంశం**

ఎలాంటి లాభాపేక్ష లేని ప్రగతిశీల వామపక్ష శక్తులు ఈ అన్వేషణ కొనసాగిస్తూనే ఉంటాయి.
అలాంటి శక్తులు ఇప్పుడు ఈటెల వైపు చూడడం సహజం.
తెలంగాణలో ఉన్న మైనారిటీ శక్తులు ముఖ్యంగా ముస్లింలు క్రైస్తవులు కూడా ఈటెల నాయకత్వాన్ని ఆశిస్తున్నారు. బిజెపి గనుక ఈటెల చేయి వదిలితే అతడు స్వతంత్రుడౌతాడు.
తెలంగాణ రాజకీయ యవనిక పై ఒక ప్రముఖ తారగా వెలుగుతాడు.

**• ఈటెల బిజెపిని వదిలేస్తే తిరిగి భారత రాష్ట్ర సమితిలోకి తిరిగి వెళ్ళడు, కాంగ్రెస్ లోకి పోలేడు**

వామపక్ష ప్రగతిశీల మైనారిటీ శక్తుల దన్నుతో ఒక నూతన రాజకీయ సమీకరణకు ఈటెల రాజేందర్ కేంద్ర బిందువు అవుతాడు. భారత రాష్ట్ర సమితిలోని అసంతృప్తులు, కాంగ్రెస్ పార్టీలోని ప్రగతిశీల వామపక్ష శక్తులు, మైనారిటీ వాదులు, సెక్యులర్ శక్తులు కలిసి, ఈటెల రాజేందర్ తో చేయి కలిపి ఒక కొత్త రాజకీయ సమీకరణకు కారణమవుతారనిస్తున్నది.
తెలంగాణలో ఒక విషయం మాత్రం స్పష్టం అవుతున్నది.

**• ఈటెల రాజేందర్ ఇకపై తెలంగాణలో రాజకీయ చర్చల కేంద్రం అవుతాడు. ఈటెల రాజేందర్ ఇల్లు ఆ చర్చలకు ఒక వేదిక అవుతుందనిపిస్తున్నది**

**రాబోయే రోజుల్లో అది స్పష్టం అవుతుంది.**

కరపత్రం తెలుగు దిన పత్రిక

సోమవారం జూలై 21 2025

## డీఎల్ఎఫ్ దళిత్ లీడర్ షిప్ సమావేశం



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

డీఎల్ఎఫ్ దళిత్ లీడర్ షిప్ ఫోరమ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో డీఎల్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి లంక సురేష్ పాల్గొన్నారు. దళితుల కోసం ఎలాంటి కార్యకమాలు చేపట్టాలని, భవిషత్తు కార్యాచరణ గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎఫ్ ఫౌండర్ లెల్ల సురేష్, రాష్ట్ర ఇంచార్జి పాలడుగు శ్రీనివాస్, మేరి మాదిగ, కరీంనగర్ జిల్లా ఇంచార్జి గజ్జెల స్వామి, మల్లయ్య గొర్రె రాజయ్య, మాజీ జడ్పీటీసీ స్వరూప, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## డీఎల్ఎఫ్ దళిత్ లీడర్ షిప్ సమావేశం

కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 20:



డీఎల్ఎఫ్ దళిత్ లీడర్ షిప్ ఫోరమ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో డీఎల్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి లంక సురేష్ పాల్గొన్నారు. దళితుల కోసం ఎలాంటి కార్యకమాలు చేపట్టాలని, భవిషత్తు కార్యాచరణ గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎఫ్ ఫౌండర్ లెల్ల సురేష్, రాష్ట్ర ఇంచార్జి పాలడుగు శ్రీనివాస్, మేరి మాదిగ, కరీంనగర్ జిల్లా ఇంచార్జి గజ్జెల స్వామి, మల్లయ్య గొర్రె రాజయ్య, మాజీ జడ్పీటీసీ స్వరూప, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ బోనాల ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ఇందిరానగర్ కాలనీ వారు నిర్వహించే ఆషాఢ మాస బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డి స్వగృహంలో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానంచారు. ఇందిరానగర్ కాలనీ గౌరవ అధ్యక్షుడు సౌందరిపేట ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సీడీఆర్ యువసేన నాయకుడు కోశికె రాజశేఖర్, డాకూరి శ్రీనివాస్, కాలనీ వాసులు యాదగిరి, ఆనంద్ మంత్రిని కలిశారు.ఈ ఆహ్వానానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించి బోనాల వేడుకల్లో పాల్గొంటానని తెలిపారు.

## రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాయిదాస్ మహేష్ గౌడ్ తెలిపారు.



జాతీయ భూమి దినపత్రిక మెదక్ నర్సాపూర్.

మెదక్ జిల్లా నర్సాపూర్ బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వాలుదాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ 21 725 తేదీన మధ్యాహ్నం 1:00 గంటలకు భారతీయ జనతా పార్టీ మీద కార్యాలయంలో సంస్థ గత ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాజీ శాసనసభ్యులు మెదక్ జిల్లా ప్రబారి ఎండల లక్ష్మీనారాయణ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేయనున్నారు కావున రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు మండల ప్రబారీలు అధ్యక్షులు నాయకులు సర్పంచుల గా పోటీ చేద్దామనుకునే ప్రతి ఒక్క నాయకులు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మీడియాతో తెలపడం జరిగింది.

## మల్కాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

కరపత్రం ప్రతినిధి జ్యోతినగర్ జూలై 20:



రామగుండం కార్పొరేషన్ మల్కాపూర్ గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మల్కాపూర్ సాయిరాం కాలనీ, రామయ్యపల్లి, శ్రీనగర్ కాలనీ వాసులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు.





కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షుడు నీలి నాగేష్ మరియు పట్టణ అధ్యక్షులు చంద్రయ్య. ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు . చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్.వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ 765 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ సెక్షన్ వరకు 63 కి,మీ ఎన్హెచ్ -765 డి, మెదక్ బైపాస్ నిర్మాణం ఇది 7 కిలోమీటర్లు ఉండనుంది.యం,పి.గా గెలిచిన ఎడాది కాలంలోనే పై రోడ్ల విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మంజూరు చేయించిన మెదక్ పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలలో అనేక సోలార్ లైట్లు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులు.ఇలా రఘునందన్ రావు గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేయించినందుకు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు మాజీ కౌన్సిలర్స్ సంఘసాని సురేష్ గారు, గోడా రాజేందర్ బుచ్చేష్ యాదవ్ ఎరుకల యాదగిరి , జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజుగారు రామ్ రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ఓంకార్ నర్సాపూర్ పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. మాజీ మండలాధ్యక్షుడు దశరథ్ ,బిజెపి నాయకులు నరేందర్ మల్లేష్ , బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ మహేష్ ,బీజీవైఎం నాయకులు సత్యం శ్యామ్ , విక్రమ్ నరేష్ , లాల్యా నాయక్ , కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది....

# వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

## - కలెక్టర్. ఉన్నతమైన విద్యా ప్రమాణాలే లక్ష్య

- కుల్చారం బీసీ సంక్షేమ శాఖ వసతిగృహ నిర్వహణ తీరు ఇతర వసతి గృహాలకు ఆదర్శం.





కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం మెదక్ జిల్లా కుల్చారం మండలం బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, మెనూ, వసతి గృహంలో మరుగుదొడ్ల పరిశీలించారు.వసతి గృహ నిర్వాహన తీరు ను పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహనికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ,కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య తో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలన్నారు.ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణ నిరంతరం పర్యవేక్షణ ఉండాలి.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు.వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ అహల్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయా లన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు. కలెక్టర్ వెంట బీసీ వసతి గృహ వార్డెన్ ఉమ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

- బిఆర్ఎస్వి రామగుండం కోఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ (చింటు)



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్, బిజెపి, టిడిపిలు గోదావరి జలాలను దోపిడీ చేస్తున్న కుట్రలో ఈ ప్రాజెక్టు భాగమని బిఆర్ఎస్వి కో ఆర్డినేటర్ కొలుగోరి సాయి కుమార్ (చింటు) అన్నారు. ఆదివారం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రామగుండం బీసీ, ఎస్సీ హాస్టల్ లో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను స్థానిక విద్యార్థులకు బిఆర్ఎస్వి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ గోదావరి నదిలో 200 టిఎంసిల వాటాను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బిఆర్ఎస్వి కో ఆర్డినేటర్ కొలుగూరి సాయి కుమార్ (చింటు) అన్నారు. పోలవరం ప్రాజెక్టు నుండి 200 టిఎంసిల గోదావరి నీటిని రాయలసీమకు తరలించడానికి ఎపి నిర్మించతలపెట్టిన అక్రమ ప్రాజెక్టు పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టును నిలిపివేయాల్సిన బిజెపి ప్రభుత్వం కూడా నిధులు అందిస్తోందని ఆయన తెలియజేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయి సహకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కళ్యాణ్, శ్రీకాంత్, రాకేష్, అజయ్, శశి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన కలెక్టర్ దంపతులు.బోనాల పండుగ, భక్తి, సాంప్రదాయం, మరియు వినోదంతో కూడుకున్న ఒక గొప్ప పండుగ. కలెక్టర్.





కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.

గ్రామీణ వాతావరణంలో నివసించే కుటుంబాల్లో బంధాలను, అను బంధాలను పెంపొందించే వారిధి బోనాలుమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నల్ల పోచమ్మ అమ్మ వారికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

బోనాల విశిష్టతను గురించి కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.పండుగను ఆషాఢ మాసంలో జరుపుకుంటారు, ఇది సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో వస్తుందని. ఈ పండుగలో, స్త్రీలు అమ్మవారికి నైవేద్యంగా బోనం (అన్నం) సమర్పిస్తారని చెప్పారు.అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే బోనం (అన్నం), పాలు, బెల్లం, నూనె మరియు ఇతర పదార్థాలతో తయారు చేస్తారని చెప్పారు.నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయి. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. పండుగ మొదటి మరియు చివరి రోజులలో ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు.

## ఏసీపీ మాధవి కుటుంబాన్ని పరామర్శించిన

- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జులై 20

హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డి.ఎస్.పి మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదివారం పరామర్శించారు. ఏసిపి మాధవి నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.